తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
13 ఆగష్టు 2025
పేజీలు : 8

# అన్ని స్కానింగ్ సెంటర్ల పనితీరుపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలి

○నందిపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు ○ఎంపీడీఓ, తహసీల్ కార్యాలయాల సందర్శన

○భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష

○పి.హెచ్.సీ, జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, ఎరువుల గోడౌన్, నర్సరీ, వెటర్నరీ హాస్పిటల్, ఫైర్ స్టేషన్ల తనిఖీ




వార్తా మెయిన్ పేజీలో

# క్విట్ ఇండియా వారోత్సవాలు విజయవంతం..

○ ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షులు కె.యాదవరాజు..

**గోదావరిఖని, జనంసాక్షి:** క్విట్ ఇండియా వారోత్సవాలు ఈ నెల 6 నుంచి 12 వరకు నిర్వహించామని..దేశ స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో అతిముఖ్యమైన ఘట్టం 1942 క్విట్ ఇండియా ఉద్యమమని..ఈ ఉద్యమం ద్వారానే దేశంలో ఒక సంచలనం జరిగిందని ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షులు కె.యాదవరాజు తెలిపారు. ప్రజల్లో దేశం పట్ల మమకారం పెరిగి మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపుమేరకు కరో యా మరో అనే నినాదం ప్రతి ఒక్కరిని కదిలింపు చేసిందన్నారు.ఈ ఉద్యమ స్ఫూర్తి 83వ క్విట్ ఇండియా వారోత్సవాల పేరుతో తెలంగాణ జిల్లా తెలంగాణ గాంధీ స్మారక నిధి..సహకారంతో సంకల్ప యూత్ వెల్ఫేర్ అసోసియేషన్..నిఫా తెలంగాణ సంయుక్త నిర్వహణలో **మిగతా 11లో**








# మరణంలోనూ వీడనిబంధం

## చెరువులో మునిగి అన్నదమ్ముల మృతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలం తిమ్మకపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు కవల పిల్లలు ఐన రాము మరియు లక్ష్మణ్ ఇద్దరి వయసు 13 సంవత్సరాలు వీరిద్దరూ అదే గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్నారు. వారు పాఠశాల అయిపోయిన అనంతరం ఇంటికి వచ్చి, తర్వాత ఈత కొట్టడానికని గ్రామ శివారులోని ఒక కుంటలో దిగగా, కుంటలో లోతు ఎక్కువగా ఉండటం మరియు పూర్తిగా నీటితో ఉండడం వలన వారికి ఈత రాక, వారు ఆ కుంటలో మునిగి మరణించినారు. అతని తండ్రి యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్.ఐ బి రంజిత్ విచారణ ప్రారంభించడం జరిగింది..

# ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించండి

**సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించిన వినయ్ రెడ్డి**

**ఆర్మూర్,ఆగస్టు 12 ( జనంసాక్షి):** ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులను కేటాయించాలని ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు.ఆర్మూర్ నియోజకవర్గం లోని ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్ రోడ్ లకు,పట్టణ అభివృద్ధికి,ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వినయ్ రెడ్డి తెలిపారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వినతి**

**నిధులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**కథలాపూర్,ఆగస్టు 12 (జనంసాక్షి)** వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు వీప్ ఆది శ్రీనివాస్ మంగళవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ నియోజక వర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు.కలికోట సూరమ్మ కుడి ఎడమ కాల్వల నిర్మాణ భూసేకరణ నిధులు మంజూరు చేయాలిలికథలాపూర్ మేడిపల్లి భీమారం మండలాల వరద ప్రధాయని కలికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాలువల నిర్మాణా నికి భూసేకరణ నిధులను విడుదల చేయవల సిందిగా కోరారు.ఇప్పటికే గత పది రోజుల క్రితం కుడి ఎడమ కాలువల నిర్మాణా భూసేకరణ కోసం 10 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇంకా కొన్ని నిధులు విడుదల చేస్తే కుడి ఎడమ కాలువల నిర్మాణం పూర్తవుతుందని ముఖ్యమంత్రి కి వివరించారు. గతంలో పిసిసి అధ్యక్షులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న సమయంలో కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టును స్వయంగా వచ్చి పరిశీలించారని, ఆనాడు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ప్రాజెక్టు పనిని ప్రారంభించి నేడు మత్తడి నిర్మాణం పూర్తి చేసుకున్నామని ప్రస్తుతం కట్ట పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కుడి ఎడమ కాలువల నిర్మాణం పూర్తయితే సుమారు 43 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. రెండు విడుదలగా నిధులు మంజూరు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు..

## రైతు భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష



**ముత్తారం ఆగస్టు 12(జనంసాక్షి)** కొత్తగా రిజిస్ట్రేషన్ భూములను కొనుగోలు చేసి పట్టా పాస్ పుస్తకాలు వచ్చినవారు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష మంగళవారం రోజున రైతులకు సూచించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. జూన్ 5 వరకు కొత్తగా పట్టాదారు పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చివరి తేది 13 ఆగస్ట్, 2025 లోపు దరఖాస్తు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు ..దరఖాస్తు ఫారం,రైతు పట్టాదారు పాస్ బుక్,రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు జిరాక్స్,పత్రాలను సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు మాత్రమే భీమా చేసుకోవాలన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏదైనా సమస్య ఉంటే వ్యవసాయ విస్తరణ అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.మైదంబండ రైతు వేదికలో రైతునుండి బీమా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని.. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కొత్తగా పాస్ బుక్కులు పొందిన రైతులు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు గానీ.. నేరుగా మండల రైతు వేదిక కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేత



**ముత్తారం ఆగస్టు 12 (జనంసాక్షి)** ముత్తారం మండలం కేషన్ అడ విశ్రీ రాంపూర్ గ్రామానికి చెందిన పునగుర్తి సరోజన అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరగా వైద్య ఖర్చుల కోసం ఆర్థికసహాయం కొరకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆశ్రమించగా మంగళవారం రోజున సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి 2,50,000 రూపాయల విలువగాల ఎల్ వో సిని బాధితురాలి కుటుంబ సభ్యులకు మంత్రి వ్యతిగత సహచరుడి చేతులమిదిగా అందజేశారు .హాస్పిటల్ ఖర్చులను సహకరించిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రి తోపాటు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు బాధ్యతరాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

## మండల పార్టీ అధ్యక్షునికి, ఏఎంసీ డైరెక్టర్లకు ఘనసన్మానం



మంథని, (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్ తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ గా నియమితులైన అబ్దుల్ రఫీక్, దాసరి గట్టయ్యలను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప కృష్ణమూర్తి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలతో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్యాల తిరుపతి, కిషన్ రెడ్డి, పిల్లి శేఖర్,సయ్యద్ ఇక్బాల్, పిడుగు భీమలింగు, అనవేన సదయ్య, బోనాల సత్యం, చాట్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ




**మంథని, (జనంసాక్షి) :** న్యూఢిల్లీలోని తాల్కటోర ఇండోర్ స్టేడియంలో ఈనెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించిన 19 వ ఆల్ ఇండియా ఇండిపెండెన్స్ కప్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ ద్వారా పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన జపాన్ షెటోరియో షికొకై కరాటే విద్యార్థిని విద్యార్థులు అండర్ 17 అండర్ 14 కథ, కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి వెండి, కాంస్య పథకాలు సాధించారు. మంథని పట్టణానికి చెందిన విద్యార్థులు అండర్ 17 కుమితే విభాగంలో ఎండీ. తహసిన్ తైభ వెండి పతకం, ఇదే క్రమంలో కథ విభాగంలో కాంస్య పథకం, అండర్ 14 కుమితే విభాగంలో పోగుల శివ సాకేత్ కాంస్య పథకం, బండారి మణికంఠ కథ విభాగంలో కాంస్య పథకం, మారేడుకొండ రిషి కథ విభాగంలో కాంస్య పథకం సాధించినట్లు శిక్షకులు కావేటి సమ్మయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిక్షకులు కావేటి సమ్మయ్య మాట్లాడుతూ గత 25 ఏళ్ల నుండి మంథని పట్టణంలో ఉచిత కరాటే శిక్షణ ఇస్తూ, అంతర్జాతీయ, జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభకు మెరుగులు దిద్దుతున్నట్లు తెలిపారు. మలేషియాలో బంగారు, వెండి పథకం, హర్యానాలో బంగారు పతకం, మధ్యప్రదేశ్లో బంగారు పతకం, గోవాలో బంగారు పతకం, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థులు సాధించడానికి ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఉచిత కరాటే శిక్షణ ఇవ్వడమే కాకుండా, పేద విద్యార్థులకు పోటీలకు వెళ్లేటప్పుడు అయ్యే ఖర్చును కూడా తానే భరిస్తున్నట్లు సమ్మయ్య పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రోత్సహించి, దాతలు సహకరిస్తే, ఇంకా ఎంతో మంది విద్యార్థులను తయారు చేస్తానని సమ్మయ్య ధీమా వ్యక్తం చేశారు. ఉచిత కరాటే శిక్షణ కోసం ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు మంథని పట్టణంలోని ఓపెన్ జిమ్ దగ్గర లేదా సమ్మయ్య నివాసం దగ్గర ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు లేదా సాయంత్రం 5 గంటలకు, లేదా 9848503412 నంబర్ ను సంప్రదించాలని కావేటి సమ్మయ్య కోరారు. ఈ పథకాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను షిటోరియు షికొకై ఇండియా అధ్యక్షులు, కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఢిల్లీ భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ శిఖోకాయి రిప్రెజెన్టివ్ పాలకుర్తి పాపయ్య, తెలంగాణ కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, మల్యాల రామస్వామి, ఇన్స్ట్రక్టర్స్ నాగలి రాకేష్, జడగల శివాని, కాబట్టి శివ గణేష్, మెట్ట హాసిని, కే శ్వేత, నందన, టి హర్షిని, పి హర్షవర్ధన్ లు అభినందించారు.

## అంగరంగ వైభవంగా "అంగారక చతుర్థి" వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా మంగళవారం గణనాథుని ఆలయాలు భక్తులతో పండుగ వాతావరణం నెలకొంటుంది. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ సంకష్టహర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. కొత్తగా చతుర్థి దీక్ష తీసుకునేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయస్కారం. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి మోదకులు ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని మంగళవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గణపతికి ఇష్టమైన వారం మంగళవారం అలాగే నవగ్రహాల్లోని కుజ గ్రహ దోషం పోవాలన్న మంగళవారం వచ్చే అంగారక చతుర్థి రోజున "ఓం గం గణపతియై నమః " అని స్మరిస్తూ విఘ్నేశ్వరున్ని దర్శించుకుంటే అన్ని సంకటాలు తొలగిపోతాయి. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది ఏడాదిలో ఒకసారిమంగళవారం వచ్చే చతుర్థి ని అంగారక అంటారు. ఈ రోజున రాత్రి 9 గంటలకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయస్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో పేర్కొనబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ ఆగస్టు 12( జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఆర్థిక సయం చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ 30,00,000 రూపాయల చెక్కులు అందజేశారు. దీని ద్వారా 90 మంది లబ్ధిపొందారు,పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగిందీ.నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని మాట్లాడిన నేతలుగత పది సంవత్సరాల కాలంలో ఎన్నడులేని విధముగా ప్రజా ఆరోగ్యం పై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుంది ఈ ప్రజా ప్రభుత్వం అని అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం పేద మధ్య తరగతి మరియు సకల జనులకు న్యాయం చేకూరుస్తుంది అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కె.కె మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపినా లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెల్మల రామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, దీటి నర్సింహులు మహిళా మండల అధ్యక్షురాలు అనిత, బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను కుమార్ , ఉచ్చిడి బాల్ రెడ్డి ఎద్దండి మహేందర్ రెడ్డి, మచ్చ కొండయ్య, జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సైదాపూర్ ఉన్నత పాఠశాలలో సైకిల్లు పంపిణీ పంపిణీ చేసిన బిజెపి నాయకులు



**సైదాపూర్ ఆగస్టు 12 (జనం సాక్షి)** సైదాపూర్ మండల కేంద్రంలోని వెంకేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున మోడీ కానుకగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు తక్కువతున్న తరుణంలో బండి సంజయ్ తీసుకున్న నిర్ణయం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అనూహ్యంగా అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉందని తన చిన్నతనంలో పాఠశాలకు వెళ్లే చిన్నతనాన్ని గుర్తు చేసుకొని మరి ఇప్పటి తరానికి ఈ సైకిల్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వకారణం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 20వేల సైకిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఒక ఆత్మీయ భరోసా కల్పించారు వారు మంత్రిగా ఉంటూ ప్రభుత్వ పాఠశాలలోని ఇబ్బందులను గుర్తుంచుకొని ఈ సైకిల్ ల కార్యక్రమాలు నిర్వహించి ఇంకా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నిరుపేద విద్యార్థులకు అండగా నిలబడడం చాలా గర్వకారణమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ అసెంబ్లీ గుర్రాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ అన్న వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ సైకిల్ లో పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగిందని దానికి మోడీ కానుకగా విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుంది అని ఈ కార్యక్రమం ద్వారా నిరుపేద ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక కష్టానికి ఇబ్బంది లేకుండా ఉండడానికి తోడుగా ఉంటూ తాను నిజమైన ప్రజానాయకుడుగా నిరూపించుకున్నారుఈ కార్యక్రమం ఉద్దేశిస్తూ మండల అధ్యక్షులు మాట్లాడుతూ మోడీ గిఫ్ట్ పేరుతో ఇచ్చిన సైకిలను విద్యార్థి విద్యార్థులు ఉపయోగించుకొని తిరిగి సంజయ్ అన్నకు మంచి మార్కులు సాధించి గిఫ్ట్ గా ఇవ్వాలని అభిప్రా యపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారు దేవేందర్ రెడ్డి, మరియు బిజెపి జిల్లా సంతోష్, మాజీ, సీనియర్ నాయకులు ఆకునూరు గ్రామ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి, ఎంపీటీసీలు జిల్లా మల్లేష్ కొనమల ముండయ్య భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది

# ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

**మంథని, (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ నాయకులు మంథని బస్టాండ్ ను సందర్శించి ప్రయాణికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్తించి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం సమర్పించారు. బస్టాండ్ లో ప్రయాణికులు ప్లాట్ఫారం పై నుంచి నేరుగా బస్సులోకి ఎక్కే విధంగా స్టాపర్స్ ని అనుసరించి బస్సులను ఆపే విధంగా చూడాలని కోరారు. ఇప్పుడు అనుసరిస్తున్న విధానం వల్ల ప్రయాణికులు ప్లాట్ఫారం దిగి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి వస్తుందని దీనివల్ల వృద్ధులకు చిన్నపిల్లలతో ఉన్న ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. వెంటనే డ్రైవర్ సోదరులకు తక్షణ ఆదేశం ఇవ్వాలని కోరారు. బస్టాండ్ మూత్రశాల డ్రైనేజీ నాలిలా వద్ద చెత్తాచెదారం నిండి దాని ద్వారా వచ్చే దుర్గంధంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ...ప్రయాణికుల కొరకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని...బస్టాండ్ ఆవరణలో ఆవులు, ఇతరత్ర జంతువులు తిరగకుండా చూడాలని వినోదం కొరకు టీవీ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ.. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. భారతీయ



జనతా పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కౌన్సిల్ మెంబర్ బీజేపీ సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ ఆగస్టు 12 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం లోని నామాపూర్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ,గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళది , వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ0 రేషన్ కార్డు అనేది కేవలం కార్డు మాత్రమే కాదు పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉంది ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది , అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము అన్నారు మహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా మన కలెక్టర్ మరియు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి , అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొన్నారు చరిత్ర సృష్టించారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్క టిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందు తుంటే కొందరికి కడుపు రగులుతుంది అన్నారు. అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షే మం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరం తరం శ్రమిస్తూనే ఉంటుంది ,ఈ కార్యక్ర మంలో నామాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ తాడేపు కొమురయ్య మరియు మహిళా మండల అధ్యక్షు రాలు అనిత నామాపూర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు గుగ్గిల శ్రీలత,పోతారం సప్న, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు డికొండ దశరథం,నవీన్ గౌడ్, వంశీ గౌడ్, కుమార్,బాల్ రెడ్డి మరియు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు నామాపూర్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అనుమతికి విరుద్ధంగా నిర్మాణం పై చర్యలు చేపడతాం నోటీసుతో తెలిపిన మున్సిపల్ అధికారులు



**ఆర్మూర్,ఆగస్టు 12 (జనం సాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో జగన్నా థం పోశెట్టి అనే వ్యక్తి మున్సిపల్ అనుమతికి విరుద్ధంగా భవనం నిర్మిస్తున్నాడని మున్సిపల్ కమిషనర్ రాజు నోటీసు జారీ చేశారు .భవనం ముం దు భాగంలో 3 మీటర్లు,వెనుక భాగంలో 1.5 మీటర్లు,ఉత్తరం వైపున 1.35 మీటర్లు, దక్షిణం వైపున 1.5 మీటర్లు సెట్ బ్యాక్ వదిలి నిర్మాణం చేయలేదని నోటీసులో పేర్కొన్నారు. మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 178 (1) 180 కింద కమిషనర్ నోటీసు జారీ చేశారు. వారం, పది రోజుల వ్యవధిలో సెట్ బ్యాక్ వదలకుండా చేపట్టిన నిర్మాణాలను తొలగించి నట్లయితే చట్ట ప్రకారం టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపడతారని నోటీసులో పేర్కొన్నారు. నిర్మాణ సమయంలో మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో భవన యజమాని దర్జాగా గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు మూడం తస్తుల భవనాన్ని నిర్మించాడు. సెట్ బ్యాక్ లేక భవనాన్ని నిర్మించినట్లు ఫిర్యాదులు రావడంతో మేల్కొన్న టౌన్ ప్లానింగ్ అధికారులు సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేశారని నోటీసు ఇచ్చారు. ఈ నోటీసు ప్రకారం యజమాని సెట్ బ్యాక్ వదిలి నిర్మాణాన్ని తొలగించవలసి ఉంటుం ది. లేని పక్షంలో మున్సిపల్ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి భవన నిర్మాణ విలువలో 25 శాతం జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. లేనిపక్షంలో సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన కట్టడాలను తొలగిస్తారు. ఈ రెండింటిలో మున్సిపల్ కమిషనర్ ఏ చర్యలు చేపడతారో వేచి చూడాలి.

## సిపిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి బిజిల్లా కార్యదర్శి మంద సుదర్శన్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 12 (జనం సాక్షి).** సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ కోరారు. మంగళవారం పట్టణం లోని కార్మిక భవనంలో పట్టణ కార్యదర్శి పంతం రవితో కలిసి మహాసభల గోడ ప్రతులనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ఈనెల 19 నుండి 22 తేదీ వరకు జరిగే మహాసభల్లో భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కార్మికులు భారీ సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కడారి రాములు, మీసం లక్ష్మణ్, అనసూయ, నాగరాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన ప్రిన్సిపల్. విజయలక్ష్మి

**గంభీరావుపేట ఆగస్టు 12 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజు ప్రిన్సిపాల్ డాక్టర్. విజయలక్ష్మి అధ్యక్షతనస్పోర్ట్స్ అండ్ గేమ్స్ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగింది. క్రికెట్ పోటీల కార్యక్రమ ప్రారంభాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అనేవి విద్యార్థుల యొక్క శారీరక, మానసిక వికాసము మరియు వినయాన్ని అలవర్చడమే కాకుండా జీవిత భవిష్యత్తును కూడా మలుపు తిప్పడంలో ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ క్రికెట్ పోటీలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, పాక. ధర్మపురి , కోఆర్డినేటర్ ఆంజనేయులు, కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్, డాక్టర్ ఆదివిష్ణు డాక్టర్ కె వి బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్ ,నాన్ టీచింగ్ స్టాఫ్,మరియు విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు,



# యూరియా కోసం రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు



**రుద్రంగి, ఆగస్టు 12 (జనం సాక్షి)**వరి నాట్లు వేసి నెల రోజులు గడుస్తున్న యూరియా అందక రైతులు గోస పడుతున్నారని, సిరిసిల్ల కేంద్రంలోని గోదాంలో యూరియా ఉందని అధికారులుచెప్పుతున్నారే తప్ప అందుబాటులోకి తీసుకురావడం లేదని రైతులకు సరిపడ యూరియా అందజేయాలని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ అన్నారు.వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జు చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలో యూరియా కొరతపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్పార్టీ నాయకులు కమలాకర్ కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించి తాసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ... వరి నాట్లు వేసి నెల రోజులు గడుస్తున్న రైతులకు అవసరమైన యూరియా దొరకడం లేదన్నారు. ఎరువుల షాపుల వద్ద, సొసైటీల వద్ద 20 రోజుల నుండి రైతులుయూరియా కోసం రాత్రింబవళు ఎదురుచూస్తూ పడిగాపులు కాస్తున్న అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రైతులకు ఒక్కరికి ఒక ఆధార్ కార్డుపై ఒకటే యూరియా బస్తాఇవ్వడంతో వ్యవసాయ పనులను వదులుకొని గంటల కొద్దీ షాపు ముందు బారులు తీరుతున్నారన్నారు. అవికూడా అందకా రైతులు వెనుదిరుగుతున్నారన్నారు. ప్రస్తుతం 230 బస్తాలు వస్తే వాటి కోసం రైతు వేదిక వద్ద రైతులు ఎగబడుతున్నారన్నారు. కేసీఆర్ పాలనలో యూరియా, ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగలేదన్నారు. గోదాంలో నిల్వ ఉంచిన యూరియాను గ్రామాలకు తీసుకువచ్చి రైతులకు అందజేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ను కోరారు. రైతుల పక్షాన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహేష్, మంచే రాజేశం, కంటె రెడ్డి, చెప్యాల గణేష్, మాడిశెట్టి ఆనందం, నాయిని రాజేశం, దుబ్బ రవి,అల్లూరి గంగారెడ్డి, రాదాసు లక్ష్మణ్, బోయిని చంద్రయ్య, అంబటి రాములు, మేకల శ్రీధర్, గొళ్లెం నర్సింగ్, గెంటె ప్రశాంత్, పెద్దులు, గంగారెడ్డి, గంగాధర్, నరేష్, బాబా, వెంకటిలతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 12 (జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి జిల్లా పరిధిలోని 63వ నెంబర్ జాతీయ రహదారిపై తరుచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాక్లూర్ మండలం మానిక్ బండార్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు గల కారణాల గురించి జాతీయ రహదారుల సంస్థ, పోలీస్, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, రవాణా తదితర శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీలు చర్చించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రహదారులపై బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు సహా, ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించేలా ట్రాఫిక్ నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇతర పట్టణాల్లోనూ ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారుల బృందంలో జాతీయ రహదారుల సంస్థ ఈ.ఈ ఎ.మలారెడ్డి , ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావ్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, హర్ష, 108 ఈఎంఆర్ఐ సంస్థ ప్రతినిధి రామలింగేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

# టిఎల్ఎం మేళా ను ప్రారంభించిన ఏఎంసీ, సింగల్ విండో చైర్మన్లు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండల ప్రాథమిక స్థాయి లో భోధించే ఉపాధ్యాయు లచే ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళా ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న ప్రారంబించారు. ఈ సందర్భంగా మంథని మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తాము తయారు చేసిన భోదనాభ్యసన ఉపకారణాలను ప్రదర్శించారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ.. మంథని మండలంలో ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనాభ్యాసన పరికరాల మేళా ప్రదర్శన చాలా బాగుందని, మండల విద్యాశాఖ చాలా కృషి చేస్తూ మండలంలో ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తుందని అన్నారు. కార్యక్రమానికి పరిశీలకులుగా విచ్చేసినటువంటి అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్ మాట్లాడుతూ టిఎల్ఎం తయారీ ని చూస్తే ఇక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో ఎంతగా కృషి చేస్తున్నారు తెలిసిపోతున్నదని కొనియాడారు.ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సభ్యులు శశిభూషణ్ కాచే , ఆర్టిఐ సభ్యులు మంథని సురేష్, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు జె. సురేష్ కుమార్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్, డిఆర్పి ప్రవీణ్, మండల రిసోర్స్ పర్సన్లు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో టీఎల్ఎం మేళా



**ముత్తారం ఆగస్టు 12(జనంసాక్షి)** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ హరిప్రసాద్ సారథ్యంలో.. మండలం లోని ప్రాథమిక పాఠశా లలో బోధనాభ్యాసన ( టీఎల్ఎం) మేలా మంగళవారం నిర్వహించారు.మండల ప్రాథమిక పాఠశాల స్థాయిలో బోధన అభ్యసన మేళ నిర్వహించడం ఇదే మొదటిసారి.ఈ మేళాలో కంప్లెక్స్ హెచ్ ఎం ల ఆధ్వర్యంలో చిన్నారులు విద్యాబోధన ఎలా చేయాలనే విషయాల పట్ల ప్రాథమిక స్థాయిలో అవగాహన ఇచ్చారు. పలువురు మధ్యన విద్యార్థులు ప్రదర్శన చేయడం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల హెడ్మాస్టర్, సిబ్బంది రోజుల పైగా వ్యయ ప్రయాసలు పడి..100 పైగా విద్యాభ్యాసన వివిధ అంశాలకు చెందిన టీచర్ లెర్నింగ్ మెటీరియల్ ఏర్పాటు చేసి అందుకు తగ్గట్టుగానే విద్యార్థులను సంసిద్ధులను చేశారు. ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనమని పలువురి కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఇలియాస్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనం సాక్షి)**నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు షబ్బీర్ అలీ కుమారుడు మహమ్మద్ ఇలియాస్భిక్నూర్ మండలం మల్లు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామ్ రెడ్డి నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశా కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్ది చంద్రకాంత్ రెడ్డి భీమ్ రెడ్డి, బల్యాల సుదర్శన్, మాజీ ఎంపీపీ సుదర్శన్, నర్సింగరావు , దశరథం, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విద్యార్థి విరాళం



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 12 జనం సాక్షి.** ..మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ నిర్మాణా నికి మండలంలోని తాండూర్ గ్రామా నికి చెందిన విద్యార్థి సూర్యప్ర తాప్ రెడ్డి 5000 రూపాయల విరాళాన్ని అందజే శారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వంశీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప ఆలయం నిర్మాణానికి విద్యార్థి విరాళం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులు విద్యార్థి సూర్య ప్రతాప్రెడ్డికి ఎల్లవేళలా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి,ఆలే కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో స్వచ్ఛంద బోధకులకు శిక్షణ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 12 ( జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న ఉల్లాస్, నవభారత సాక్షరత కార్యక్రమం పరిశీలించడానికి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమన్వయ కర్త గోవిందరావు హాజరై పలు సూచనలు చేశారు. మండల స్థాయి శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు గ్రామస్థాయిలో స్వచ్ఛంద బోధకులకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించడం జరిగిందని, 100% అక్షరాస్యత సాధించడానికి వాలంటరీ టీచర్స్ కి ప్రేరణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించడం జరిగిందన్నారు. ఒక్కొక్క వాలంటరీ టీచర్స్ కి పదిమంది నిరక్షరాస్లని కేటాయించడం జరిగిందని వాలంటరీ టీచర్స్ వారికి 90 రోజుల పాటు బోధన సాగించడం ద్వారా చదవడం రాయడం అక్షరాలు గుర్తించడం సంఖ్యాశాస్త్రం జీవన నైపుణ్యాలు వృత్తివిద్యా నైపుణ్యాలు నేర్పించాలని కోరడం జరిగిందని, 90 రోజుల తర్వాత ఒక ఎగ్జామ్ పెట్టి 33% సాధించినట్లయితే వారికి సర్టిఫికేట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.

# గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు



**పెద్దపల్లి,ఆగస్టు 12(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని గాయత్రి జూనియర్ కళాశాలలో మంగళవారం అట్టహాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజిని శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్ విద్య అనేది చాలా ప్రాముఖ్యమైనది అని విద్యార్థులు కష్టపడి చదివి అత్యున్నత స్థాయిలో ఎదగాలని మన కళాశాలలో ప్రతి సంవత్సరం ఇంటర్ విద్యలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని వారికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరం అత్యున్నత ఫలితాలు సాధించాలని సూచనలు చేశారు. అల్లెంకి రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక శిలను శిల్పి ఏ విధంగా తన నైపుణ్యంతో శిల్పంగా మారుస్తాడో అదేవిధంగా గురువులు విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యం ఉన్న వ్యక్తులుగా తయారుచేస్తారు, కాబట్టి గురువులు చెప్పినట్లుగా సక్రమంగా నడుచుకొని భవిష్యత్తులో ఎదగాలని సూచనలు చేశారు. కే అనుశ్రీ 464/470,బి. శ్రీ హర్షిని 460/470 (ఎంపీసీ) సనా మహవీన్ 436/440 (బైపిసి) లక్ష్మీప్రియ 450/500 (సిఈసి) ఏడుగురు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించడం జరిగింది. గాయత్రి జూనియర్ కళాశాలలో పని చేసే ఆయమ్మకు నిత్యవసర సరుకులు మరియు డబ్బులు ఇవ్వడం జరిగింది. విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బీఎస్పీ బలోపేతానికి కృషి చేయాలి




**పెద్దపల్లి,ఆగస్టు 12(జనంసాక్షి) :** గ్రామ స్థాయి నుండి బహుజనులు ఏకం చేసి బీఎస్పీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పెగ నరేష్ పిలుపునిచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా సమీక్ష సమావేశం మంగళవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంఛార్జి నరేష్ జిల్లాలో బీఎస్పీ పార్టీ పరిస్థితులను అసెంబ్లీ, సెక్టార్, బూత్ స్థాయి కమిటీల రిపోర్ట్ ను పరిశీలించారు. కమిటీలు లేని ప్రాంతంలో కార్యకర్తలను సమావేశపర్చి కమిటీలను నియమిం చాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీని గెలిపిం చుకోవాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు పూర్తి రుణమాఫీ చేయడంలో, సన్న రకాల వరి ధాన్యానికి ఇవ్వాల్సిన రూ 500 బోనస్ హామీలను పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. బిసి ప్రధాని అని చెప్పుకునే నరేంద్ర మోడీ దేశంలో బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో జనాభా లెక్కలప్రకారం సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, రామగుండం అసెంబ్లీ ఇంఛార్జి జింక ఉదయ్, అసెంబ్లీ అధ్యక్షుడు జనగామ లింగయ్య, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద, నాయకులు జనగామ అంజయ్య, పల్లికొండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యాలయం ముందు మంగళవారం. ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆగస్టు 12 న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి 90 సంవత్సరాలు అవుతుందని, ఆగస్టు 12 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నోలో బెనారస్ విశ్వవిద్యాలయంలో. భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ ఆజాద్ ప్రేమ్ నారాయణ్ భార్గవ్ బబ్రుద్దీన్ వారి నాయకత్వాన 1936 ఆగస్టు 12 ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన విద్యార్థి సంఘం భారతదేశంలో మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ పని ఆనాడు. బానిస చెర నుండి మాతృభూమి విముక్తికై వీరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ స్వసంత్రం ఆ జన్మకు అని పంతం వీడం అంటూ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని భరతమాత బానిస సంఖెళ్ళ నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోర్లు బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన మన దేశంలో ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ పోరాటాలు త్యాగాలు దేయంగా ఏర్పాటైన విద్యార్థి సంఘం స్వతంత్ర ప్రభుత్వ విద్య పరిరక్షణకై శాస్త్ర విద్యా విధానముకై విద్య కామన్ విద్యా విధానం అమలు కై శాస్త్రీయ విద్య కై నిరంతరం పోరాటం సాగిస్తూ 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90వ సంవత్సరంలో అడుగుపెట్టిన మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్, ఏ ఎస్ ఎఫ్ నాయకులు సంపత్, ప్రశాంత్, రాజు, శ్రీకర్, గణేష్, హర్ష, మరియు మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు దశరథ్, బాలరాజ్, ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెండింగ్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 12(జనంసాక్షి) :** జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్ర మాల పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. సిసి రోడ్లు, ఆసుపత్రి మరమ్మత్తులు, సబ్ సెంటర్ల నిర్మాణం పనులు పురోగతి వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు,రెసిడెన్షియల్ పాఠశాలల,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పూర్తిచేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయానికి గుడిగంటలు బహుకరణ



**పెద్దపల్లి,ఆగస్టు 12(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ దేవా లయంలో పోగుల భూమయ్య స్మార కార్థం పోగుల స్వప్న మహేష్ 3 గుడిగంటలు బహుకరించారు. దే వాల యంలో మంగళవారం గుడి గంటలను గౌడ సంఘం నాయ కులకు అందజేశారు. ఈ సంద ర్భంగా భూషణ వేణి సురేష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు, దయవల్ల వారికి కోరిన కోర్కెలు తీరడంతో గుడిగంటలు అందించినందుకు ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు రేగుంట సురేష్ గౌడ్, సభ్యులు తిర్రి సమ్మయ్య గౌడ్, రేగు ంట ప్రభాకర్, తిర్రి రఘు, తిర్రి శ్రీనివాస్ గౌడ్, బొబ్బిలి శంకరయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ బొడ్డుపల్లి శ్రీనివాస్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# భూమి కబ్జా చేసి బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి




**పెద్దపల్లి,ఆగస్టు 12(జనంసాక్షి) :** తమ భూమిని కబ్జా చేసి భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సలిగంటి రామలక్ష్మి పోలీస్ అధికారులను కోరారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణం కమాన్ ప్రాంతంలో తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో నిర్మాణం చేపట్టగా బొంకూరి రవీందర్ ప్రోద్బలంతో అతని సోదరుడు బొంకూరి రాజేందర్ కూల్చివేసి సామగ్రి ఎత్తుకెళ్ళారని ఆరోపించారు. ఈనెల 10న మాపై దౌర్జన్యానికి పాల్పడ్డ సదరు వ్యక్తులపై 100కి ఫోన్ చేసి పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు రామలక్ష్మి వాపోయారు. తనతో పాటు అనేక మంది భూములు కబ్జాకు పాల్పడ్డారని, వారి నుండి రక్షణ కల్పించి న్యాయం చేయాలని పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. సమావేశంలో లక్ష్మి, విజయ, కమల, లక్ష్మి, నూరుబీ, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో కృత్యాధార భోధన చేయాలి

## మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి



మల్లాపూర్, ఆగస్టు 12( జనం సాక్షి )పాఠశాలల్లో కృత్యాధార భోధన చేయాలి మనోళ్ల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలోమండల విద్యాధికారి దామోదర్ రెడ్డి అన్నారు.మల్లాపూర్ మండల కేంద్రం లో ప్రాథమిక పాఠశాలల్లో భోధిస్తున్న ఉపాధ్యాయులు వారు భోధనకు ఉపయోగిస్తున్న బోధనో పకరణ కృత్యాలను మండల స్థాయి మేళలో ప్రదర్శించారు మండలం లోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న 28 మంది ఉపాధ్యాయులు సుమారు 35 బోధనోపకార కృత్యాలను మేళాలో ప్రదర్శించినట్లు మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి తెలిపారు , అదే విధంగా ప్రతిరోజు విద్యాబోధనలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధనోపకరణాలను ఉపయోగించాలని కోరారు , జిల్లా స్థాయి మేళాకు పది మంది ని ఎంపిక చేసినట్లు తెలిపారు , కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భాస్కర్ సీఆర్పీ లు మహేశ్ ,దేవరెడ్డి , విజయ్ ప్రసాద్ వివిధ పాటశాలల నుండి ఉపాధ్యాయులు , ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## మండల సమైక్య ఆధ్వర్యంలో వివోఏలకు శిక్షణ కార్యక్రమం



ముస్తాబాద్ ఆగస్టు 12( జనం సాక్షి):ముస్తాబాద్ మండల శుభోదయ మండల సమాఖ్యలో ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా మండల ఏపిఎం జయసుధ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ , డిఆర్డిఓ ఆదేశాల మేరకు శుభోదయ సమాఖ్య ఆధ్వర్యంలో సామాజిక చేకూర్పు క్రింద కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మండల సమైక్య కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం గ్రామ సమాఖ్యలు, పాలకవర్గ సభ్యులు , ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళ గ్రూపులలో లేని సభ్యులను సంఘాల్లోకి చేర్చే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలిపారు, దివ్యాంగుల స్వశక్తి సంఘాలు చేయడం, అలాగే వృద్ధుల స్వశక్తి సంఘాలు చేయడం, కిశోర బాలికల సంఘాలు చేయడం ఈ సంఘాలలో అర్హత గల సభ్యులను సర్వే చేసి వారికి అవగాహన కల్పించి సంఘాల్లోకి చేర్పించి ఈనెలాఖరులోగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలని శిక్షణలో సంబంధిత వివోఏ లకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ఏపిఎం జయసుధ, మండల సి సి లు సిహెచ్ లక్ష్మణ్, శోభన్ బాబు, రమేష్, రాజ్యలక్ష్మి, లీలారాణి, పద్మ, సరోజన, ఎమ్మెస్ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత




మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి సీనియర్ బీజేపీ నాయకుడు బత్తిని నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని భార్య స్వరూప, కుమారుడు రజనీకాంత్ ను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్ అనంతరం మాజీ ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు మొల్కురి శ్రీనివాస్ వారి కుటుంబ ఆర్థిక పరిస్థితినీ వివరించగా వెంటనే స్పందించిన మెరుగు హనుమంతు 10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బీజేపీ కార్యకర్తల పార్టీ అని, వారి శ్రేయస్సు కు ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని తెలిపారు, కల్వచర్ల గ్రామంలో బిజెపి నాయకుడు బత్తిని నరసయ్యను కోల్పోవడం చాలా బాధాకరం వారి ఆత్మ శాంతికి చేకూరాలని, ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక చైర్మన్ కదిరి కళాధర్ రెడ్డి మరియు బీజేపీ నాయకులు దొంతుల సురేష్, గుండా శంకరయ్య, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, విశ్వ హిందూ పరిషత్ నాయకులు సురేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించిన బీజేపీ నాయకులు



గంభీరావుపేట ఆగస్టు 12 (జనం సాక్షి భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులు అమరులైన వారిని స్మరించుకుంటూ నేటి భావితరాలకు వారి యొక్క త్యాగాలను గుర్తు చేస్తూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని 79వ స్వతంత్ర దినోత్సవాన్ని ప్రపంచానికి మన దేశ శక్తిని చాటిన సైనికుల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన ఆపరేషన్ సింధూర విజయం పట్ల గర్వంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాతో దేశభక్తిని చాటుకుందాం అని పిలుపునిచ్చారు. జిల్లా కన్వీనర్ మల్లారం సంతోష్ రెడ్డి , మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ దేశాలకు భారతదేశ చరిత్రను ఐక్యతను చాటే విధంగా హర్ ఘర్ కార్యక్రమం ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ కొక్కు దేవేందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ ,ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు సర్పంలు కోశాధికారి నాగరాజుగౌడ్ ,మండల కన్వీనర్ సత్యనారాయణ, గంట అశోక్ పత్తి స్వామి కల్వకుంట్ల కిషన్ రావు, ఆంజనేయులు స్వామి మహేష్ యాదవ్ సర్వోత్తమ్ దేవేందర్ యాదవ్ ,భాష వేణి రవీందర్ కొమిరిశెట్టి రాజు ఎల్లం సర్పంలు , రాజు శ్రీధర్ గౌడ్ ష్ సంతోష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కులం మతం ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒకటే



కథలాపూర్, జూలై 12( జనం సాక్షి )కథలాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని. బీజేపీ కథలాపూర్ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి అన్నారు. దేశ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా మంగళవారం రోజున కథలాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కథలాపూర్ బస్టాండ్ నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై,వందేమాతరం అని నినాదాలు చేస్తూ పాదయాత్ర చేపట్టినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిపై తివర్ణ పతాకం ఎగరవేయాలన్నారు. జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కులం,మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒకటే అని తెలిపారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ గోపాడి సురేందర్ రావు,సంద్యాదపు వెంకటేష్,మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ,మండల కన్వీనర్ కథలాపూర్ మహేష్,ప్రధాన కార్యదర్శి గడ్డం జీవన్ రెడ్డి, నరెడ్ల రవి,సీనియర్ నాయకులు గాంధారి శ్రీనివాస్,బద్రి సత్యం బండ అంజయ్య,అరె శివ,యాటకర్ల అశోక్,కాసోజి ప్రతాప్,ఆనంద్ రెడ్డి,నరేష్, గంగారెడ్డి,శ్రీను బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సీతారామ్ ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం




నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 12 (జనం సాక్షి)సిపిఎం పార్టీ భారత ప్రధాన మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతా రామ్ ఏచూరి డెబ్బై మూడవ జన్మదిన సందర్భంగా ఈరోజు పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుల్లో ఒకరైన సీతారాం ఏచూరి అంతర్జాతీయంగా కమ్యూనిస్టు పార్టీ విధానాలను ప్రచారం చేయటంలో మరియు దేశంలో మత విద్వేషాలకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలను మతతత్వ బిజెపిని వ్యతిరేకించటంలో ఇండియా కూటమిగా ఏర్పాటు చేసి ఐక్యపరచటంలో సీతారామయ్య చొరి గారి కృషి అనిర్వచనీయమని ఆయన ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ కష్టజీవుల పక్షాన కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం తన వర్గ దృక్పథాన్ని వీడనాడి పేదల కోసం పోరాటాలు నిర్వహించారని. ప్రజా సమస్యలను భారత పార్లమెంట్లో రాజ్యసభ సభ్యుడిగా ఎలుగెత్తి చాటటంతో పాటు వాటి పరిష్కారానికి మార్గాలను సూచించారని. భారత రాజ్యాంగాన్ని లౌకిక భావాలను కాపాడటం కోసం నిరంతరం కృషి చేశారని. నేటి భారత నేటి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతున్న సందర్భంలో వాటికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ఆయన కృషి ఎనలేనిదని భారతదేశంలో కార్మిక వర్గ రాజ్యాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తన జీవితాంతం కృషి చేశారని. ఆయన ఆశయం మేరకు దేశంలో సిపిఎం పార్టీ కష్టజీవుల సమస్యలపై పోరాడుతుందని మత విద్వేషాలను వ్యతిరేకిస్తూ ఇస్తూ భారత ప్రజలను ఐక్యం చేసి లౌకికవాద రాజ్యం ఏర్పాటుకు కృషి చేయటమే సిపిఎం పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుజాత, విగ్నేష్, నగర నాయకులు నరసయ్య, దీపిక మరియు ఈవీఎల్ నారాయణ, ఉద్ధవ్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా బైక్ ర్యాలీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనంసాక్షి)**వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో పట్టణ పురవీధుల గుండా మంగళ వారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రతాప రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ జెండాను మూడు రోజుల పాటు ప్రతి ఒక్కరు ఇంటిపై ఎగరవేసి మన దేశ ఔన్నత్యానికి పాటుపడాలన్నారు. ఎందరో త్యాగదనుల బలిదానాలతో వచ్చిన స్వాతంత్ర భారత దేశం లో మనము జీవనం కొనసాగిస్తున్నామని, ప్రతి ఒక్క భారతీయుడు కూడా ఇంటిపై జెండా ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు వెంకటస్వావి ం,రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, చందనం రవి,కృష్ణ స్వామి, రేగుల శ్రీకాంత్ నేరెళ్ల సాయి,బిల్లా కృష్ణ, సగ్గు రాహుల్, బచ్చు వంశీ, మనోజ్ పిన్నింటి హనుమన్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ బోధించుటకు దరఖాస్తు ఆహ్వానం



**ముత్తారం జులై 03(జనంసాక్షి)** /ముత్తారం మండలంలోని ధర్యాపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ మోడల్ స్కూల్ లో పిజీటి ఆంగ్లం (ఇంగ్లిష్) బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఎం ఏ ఇంగ్లిష్ (బిఈడి) ఉండాలని తెలిపారు ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 20/08/2025 తేదీ వరకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తో పాటు డెమో క్లాస్ కి హాజరుకావాలని సూచించారు అభ్యర్థులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9885354 200తెలిపారు

## సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్.



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 12, (జనం సాక్షి).** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 21 వ వార్డు గణేష్ నగర్ లో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మూశం రమేష్ మాట్లాడుతూ 21వ వార్డ్ గణేష్ నగర్ లో మౌలిక సహకార్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే అధికారులు మౌలిక సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో జువ్వాజి విమల, నక్క దేవదాస్, కాలనీ వాసులు గాజుల రాజు, ఉమాపతి, భాస్కర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ చేసిన ఎస్ఐ

**నాగిరెడ్డిపేట,ఆగస్టు 12 జనం సాక్షి.**..మండల కేంద్రంలోని గోపాల్పేట జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులను స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి,పిటి సభావత్ కృష్ణ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## సిరిసిల్ల గజల్ కవి బూర దేవానందం కు సన్మానం

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 12 (జనంసాక్షి).** సిరిసిల్లకు చెందిన కవి గజల్ భూమానందం ను తెలంగాణ భాష సాంస్కృత శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రఖ్యాత గజల్ రచయిత్రి విజయ గోలి రచించిన నవరాగిణి గజల్ పుస్తక ఆవిష్కరణజరిగింది. ఈ సందర్భంగా సిరిసిల్లకు చెందిన గజల్ కవి బూర భూమానందం ఆత్మీయంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. భూమానందం పురస్కారం అందుకోవడం పట్ల మారసం, సీసాస, జిరసం కవులు రచయితలు హర్షం వ్యక్తం చేశారు

## 108 అత్యవసర సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 12 (జనంసాక్షి)** జిల్లాలో 108 అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారి డాక్టర్ రజిత అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. క్షతగాత్రులకు 24 గంటలు సేవలు అందించాలని ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండా లని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నేమ్ జఃహ, 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనా ర్ధన్, జిల్లా మేనేజర్అరుణ్ కుమార్,108వాహన సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో మానసిక ఆరోగ్యం పై అవగాహన



**గంభీరావుపేటఆగస్టు 12, (జనం సాక్షి)** మం డల కేంద్రంలో ని నర్మల గురుకుల సాంఘిక స ంక్షేమ హాస్టల్లో ప్రమ ుఖ మానసిక వైద్య నిపు ణు లు డాక్టర్ ప్రవీణ్ కు మార్ ఆధ్వర్యంలో బాల బాలికలకు సామాజిక భావోద్వేగా పరిస్థితులు సంబంధించిన మరియు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ సృజన వారి సిబ్బంది మరియు డాక్టర్ ప్రవీణ్ సి హెచ్ ఓ రమేష్ మరియు వైద్య సిబ్బంది హాస్టల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 12 (జనంసాక్షి):** పేకాట ఆడితే ఉపేక్షించేది లేదని పెద్ద కొడప్గల్ ఎస్సై జీ. అరుణ్ కుమార్ యాదవ్ మంగళవారం తెలిపారు. మండలంలోని వడ్లం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసినట్లు, 10 మంది జూదరులను పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 9 ఫోన్లు, 14,430 రూపాయలు, 5 బైకులు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేకాట వల్ల కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందని, కొందరు జూదరులు పేకాట వల్ల అప్పుల పాలవుతూ భూములను, ఇళ్లను, బంగారు ఆభరణాలను అమ్మడం జరుగుతుందని తెలిపారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం ఇవ్వాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## మాదకద్రవ్యాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత

### రామగుండం ఎస్ఐ సంధ్య



**రామగుండం, జనంసాక్షి:**లజిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యర్యంలో రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'మత్తు వదలరా సోదర' 'వ్యసనాలకు లోనుకాకు' అనే నినాదం తో సోదర బంధం రాఖీల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఎస్ఐ జి.సంధ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి.స్వర్ణలత మాట్లాడుతూ నేటి యువత తమవంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజానికి కొరకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లా మహిళా సాధికారత కో-ఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళల హక్కులు,అంగన్వాడీ సేవలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, టోల్ ఫ్రీ నెంబర్స్, ఉన్నత విద్యా, లింగ వివక్షత, పోక్సో చట్టం, బాల సదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.మోహన్, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది, డి-అడిక్షన్ ఇంచార్జ్ కిరణ్, సిబ్బంది, ఐసిపిఎస్ శ్రీనివాస్, సతీష్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు రామగుండం బంగారు బాట

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి:**భవిష్యత్ తరా లకు రామగుండం నగరం బంగారు బాట అవుతుందని స్థానిక శాసన సభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు .టియుఎఫ్ఐడిసి నిధులు రూ.10లక్షల అంచనా వ్యయంతో సప్తగిరి కాలనీలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో ఖాజీపల్లిలో నిర్మాణం చేపట్టనున్న సిసి రోడ్డు, యు జిడి నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీతో కలిసి మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగరంలో గణనీయమైన మార్పు కనిపిస్తుందని అన్నారు. నగరంలో అన్ని కాలనీలలో రోడ్లు,డ్రైనేజీలు, మంచినీరు,వీధిదీపాలు సౌకర్యం అందుబాటులోకి తీసుకువ స్తున్నామని అన్నారు. అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. గతంలో సప్తగిరి కాలనీ వరద మయమైనప్పుడు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన వెంటనే వరదనీటి కాలువతో పాటు రోడ్డు సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. సప్తగిరికాలనీకికి ఇక వరద ముప్పు ఉండదని అన్నారు. భూములు తీసుకున్న ఎన్‌టిపిసి సంస్థతో పాటు గత పాలకుల నిర్లక్ష్యానికి గురయిన ఖాజిపల్లిని ఇప్పుడు అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని అన్నా రు. చీకట్లో మగ్గుతున్న ఈ ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ , వీధి దీపాల ను ఏర్పాటు చేసి కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు. అభివృద్ధి పనులన్నీ అధికారుల పర్యవేక్షణలో నాణ్యతగా జరుగుతున్నాయని అన్నారు. అందంగా తీర్చిదిద్దుతున్న ఈ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు కూడా సహకరించిచెత్త బయట వేయకుండా మున్సిపల్ వాహనానికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ ముస్తాఫా, కొలిపాక సుజాత, నగరపాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజాజమీల్అహ్మద్,ఎఇలు మీర్, చంద్రమౌళి, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## యాంటీ నార్కోటిక్స్ శిక్షణకు హాజరైన మేజిక్ రాజా



**గోదావరిఖని, జనంసాక్షి:**తెలంగాణ రాష్ట్ర మాదక ద్రవ్యాల నిరోధక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో మంగళవారం నిర్వహించిన శిక్షకులకు శిక్షణ కార్యక్రమంలో స్థానిక మోటివేషనల్ స్పీకర్ మేజిక్ రాజా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (ఈగిల్) డైరెక్టర్ జనరల్ సందీప్ శాండిల్యా, అదనపు డీసీపీ కృష్ణ మూర్తి, డీఎస్పీ సంతోష్ కుమార్, శ్రీనివాస్, ఇంపాక్ట్ మాస్టర్ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు తదితరులు సహజ, కృత్రిమ మాదక ద్రవ్యాలలో రకాలు, వాటిని వినియోగించే విధానం, టీనేజ్ యువత మాదక ద్రవ్యాలకు ఎలా బానిసలవుతారు..? ఫెడ్లర్లుగా ఎలా మారుతారు? మాదక ద్రవ్యాల వ్యసనపరులను ఎలా గుర్తించాలి? అనే అంశాల పట్ల శిక్షణనిచ్చారని రాజా తెలిపారు. ఈ శిక్షణ పొందిన వారు..వారి ప్రాంత విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా అవగాహన కలిగించాలని సూచించారన్నారు.

## కడుపు నిండా భోజనం పెట్టిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్



సుల్తానాబాద్,ఆగస్టు 12(జనంసాక్షి) : పొట్ట చేత పట్టుకొని రాష్ట్రం గానీ,రాష్ట్రానికి.. ఛత్తీస్‌గఢ్ రాయచూర్ నుండి కుటుంబ సమేతంగా వచ్చి జీవనోపాధి పొందుదాం అనుకుంటే ఇక్కడ జీవన ఉపాధి లేక తినడానికి తిండికి లేక అల్లాడుతూ వారి పిల్లలను రోడ్డుమీద అన్నం పెట్టించండని అడుగుతూ తిరుగుతుండగా సుల్తానాబాద్ లో స్థానికులు యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్ కు, ఫోన్ చేసి చెప్పగా తక్షణమే స్పందించిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్ సుల్తానాబాద్ బస్టాండ్ లో నివాసం ఉన్న వారిని స్వయంగా వెళ్లి వారిది ఏ గ్రామం ఏ రాష్ట్రం నుండి వచ్చారో వారి పరిస్థితులు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు మొత్తం మందికి కడుపునిండా భోజనం అందించి వారి కడుపు నింపడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఎవరైనా ఆకలితో ఉన్న వారు మమల్ని సంప్రదిస్తే మేము వారికి ఉచితంగా భోజనం అందిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో, యువ సంకల్ప ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కామని రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ ఫౌండేషన్ సభ్యులు ఆశాడపు క్రాంతి కుమార్, కుర్మ ధీరజ్,తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటికి ఐపిఎస్ విద్యార్థిని ఎంపిక

### అభినందించిన పాఠశాల యాజమాన్యం




సుల్తానాబాద్,ఆగస్టు 12(జనంసాక్షి) : మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన అల్లేపు సహస్ర బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికయింది. సుల్తానాబాద్ మార్కండేయ కాలనీకి చెందిన అల్లేపు సహస్ర ట్రిబుల్ ఐటికి ఎంపిక కావడం పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ పుష్పగుచ్చం అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన షబ్బీర్ అలీ కుమారుడు ఇలియాస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనం సాక్షి)యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు షబ్బీర్ అలీ కుమారుడు మహమ్మద్ ఇలియాస్ భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు సింగిల్ విండో చైర్మన్ కిష్ట గౌడ్ కుమారుని వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మద్ది చంద్రకాంత్ రెడ్డి, భీమ్ రెడ్డి, బల్యాల సుదర్శన్, మాజీ ఎంపీపీ సుదర్శన్, నర్సింగరావు , దశరథం, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

### మండల వ్యవసాయ అధికారి అనూష

ముత్తారం ఆగస్టు 12(జనంసాక్షి) మండల కేంద్రంలోని పీఏసీఎస్, ఆగ్రోస్ ఫెర్టిలైజర్ తో పాటు , ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాలలో యూరియా అందుబాటులో ఉంటుందని మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు.ఈమేరకు మంగళవారం రోజున పిఏసిఎస్ ఎరువుల గోదాం తో పాటు మండలం లోని పలు ఫర్టిలైజర్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. పీఏసీఎస్ కేంద్రాల ద్వారా యూరియా, ఆగ్రోస్, ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాలలో 1500 యూరియా సరఫరాకు అందుబాటులో ఉందని రైతులు ఎటువంటి అపోహలను నమ్మెదని వెల్లడించారు. పంటలఅవసరానికిమాత్రమే యూరియానుతీసుకువెళ్లాలనిరైతులకు సూచించారు.

# విద్యార్థిని విద్యార్థులు గొప్పగా ఎదగాలి




సుల్తానాబాద్,ఆగస్టు 12(జనంసాక్షి) : విద్యార్థిని విద్యార్థులు గొప్పగా ఎదగాలని ఆర్డీఓ గంగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని భూపతిపూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు ఎమ్మెస్ కే ఆధ్వర్యంలో విద్యార్థులకు సేవా కార్యక్రమంలో భాగంగా, నోట్ బుక్స్, పెన్నులు, స్కూల్ బ్యాగ్స్, ఆట వస్తువులతో పాటు, షూ, టీవీ, 50 మంది విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందించగా, ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ బషీరుద్దీన్, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తదితరులు, విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, బ్యాగులు, ఆట వస్తువులతో పాటు, షూ , టీవీ, స్పోర్ట్స్ డ్రెస్సులుపంపిణీ చేసిన అనంతరం, ముఖ్య అతిథిగా హాజరైన,ఆర్డీవో గంగయ్య మాట్లాడుతూ ఎం ఎస్ కెమంచి సమాజం కోసం సొసైటీ కరీంనగర్, ఆధ్వర్యంలో భూపతిపూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు నోట్ బుక్స్ ,పెన్స్, స్కూల్ బ్యాగ్స్, ఆట వస్తువులు, షూ , టీవీ, స్పోర్ట్స్ డ్రెస్ 50 మంది విద్యార్థులకు అందజేయడం ఎమ్మెస్ కే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సుల్తానాబాద్ మండల ఎమ్మార్వో బసిరుద్దీన్ సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరేపల్లిరాజయ్య, గర్రెపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కవిత భూపతిపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పలత ఉపాధ్యాయులు, పద్మ, శ్రీమతి ప్రసన్న, శ్రీనివాస రావు, ఎం ఎస్ కె.ప్రతినిధులు శివ కోటేశ్వర్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు, ముఖ్య అతిథిగా హాజరైనఆర్డీవో గంగయ్య మాట్లాడుతూ ఎమ్మెస్ కే ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థుల విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేసి, ప్రోత్సహించడం గొప్ప కార్యక్రమమని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని, అప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను అధిగమిస్తారని స్పష్టం చేశారు. ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థుల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు, ఎక్కువగా అవకాశాలు వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించాలని ఆర్డీఓ గంగయ్యసూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ కే ప్రతినిధులను పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనం సాక్షి)ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి అధ్యాపకుల విద్యార్థుల సహకారంతో కాలేజీ పూర్వ విద్యార్థి కీర్తిశేషులు జెర్సీ బాల్‌రాజ్ గౌడ్ గారి జ్ఞాపకార్థం కాలేజ్ ఆడిటోరియంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథి హా జరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు , అధ్యాపకులకు అభినం దనలు తెలియజేశారు. అవసరమున్న వారికి ఆపదలో రక్త దానం చేసి ప్రాణాలు కాపాడాలని, ముఖ్యంగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రక్తదాన విషయంలో రాష్ట్రంలోనే ముందుండాలని అన్నారు. మన జిల్లాకే కాకుండా చుట్టుపక్కల జిల్లాలకు కూడా రక్తాన్ని అందిస్తున్నామని, మన జిల్లాలోని జిల్లా అధికారులు, మరియు సిబ్బంది తప్పకుండా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ప్రతి ప్రజావాణిలో కోరుచు న్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం రాజన్న కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధులు రఘుకుమార్, దస్థిరం, నరసింహం, రమేష్ రెడ్డి, కాలేజీ అధ్యాపకులు శ్రీనివాస్ రావు, సుధాకర్, కీ.శే బాలరాజు గారి భార్య, పిల్లలు, విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు.

## ఉద్యోగులందరు కలిసి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి సహకరించాలి




యైటింక్లయిన్ కాలని ఆగస్టు 12 (జనంసాక్షి) : సంస్థ పది కాలాలపాటు ఉండాలంటే ఉద్యోగులందరూ కలిసి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని ఏరియా జీఎం బండి వెంకటయ్య అన్నారు. మంగళవారం వకీల్‌పల్లి గనిలో ఏర్పాటు చేసిన మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్థ ఛైర్మన్అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల ఈ నెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు అన్నీ గనులలో కంపెనీ స్థితి గతులను గురించి, ప్రస్తుత సంవత్సర ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పాదకత, పరికరాల వినియోగం, ఖర్చు, ఏరియాలో, కంపెనీలో ఉత్పత్తి స్థితి మొదలైన అంశాలపై ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకొనుటకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశములో 2025-26 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రముల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రముల వినియోగం, సింగరేణి సంస్థలో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి? తదితర అంశాలపైన మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల తెలిపిన విషయాలను గమనంలో ఉంచుకొని మన ముందు ఉన్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం కోసం ఉద్యోగులు భాధ్యత నెరిగి భూగర్భ గనుల్లో ఉన్న అన్నీ డిపార్ట్మెంట్స్‌లో పనులు చేయుటకు సద్దంగా ఉండాలన్నారు. మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఎస్‌ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావ్, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర ఉన్నారు. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, గని మేనేజర్ రవికిరణ్, రక్షణ అధికారి రామ్ కుమార్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సంక్షేమాధికారి నరేష్, పిట్ సెక్రెటరీ బొంత రాజు, గని ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గనులు డిపార్‌మెంట్‌లపై కేఎల్ మహేంద్ర 18వ వర్ధంతి



**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి కార్మికులకు పది శాతం లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత, ప్రపంచ కార్మిక సంఘాల మాజీ అధ్యక్షులు కేఎల్ మహేంద్ర 18వ వర్ధంతి సందర్భంగా సింగరేణి ఆర్జీ.వన్ ఏరియా లోని గనులు, డిపార్టైంట్స్..ఓసిపి.5లలో ఏఐటియుసి ఆర్జీ.వన్ బ్రాంచి ఆద్వర్యంలో మహేంద్ర చిత్రపటాలకు నాయకులు, కార్యకర్తలు..కార్మికులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మంగళవారం జిడికె.2ఎ ఇంక్లైన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కె.ఎల్.మహేంద్ర జీవితం భారత కార్మికవర్గ పోరాటాలతో ముడివేసుకొన్నదని, కార్మిక సంఘాల నిర్మాతగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులుగా, వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడుగా విస్తరించిన ఆయన జీవితం దశాబ్దాల భారత కార్మికోద్యమ సజీవ చరిత్ర అని ఆయన అన్నారు.కె.ఎల్.మహేంద్ర జీవితం ప్రజల కోసం పని చేసే వారందరికి, ముఖ్యంగా కార్మిక రంగంలో పనిచేసే వారికి స్ఫూర్తిని స్తుందనటంలో ఎటువంటి సందేహం లేదని , సింగరేణిలో లాభాల వాటాని సాధించిన ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా జిడికె 2ఏ ఇంక్లైన్ గనిలో వారికి నివాళులర్పించి వారి సేవలను స్మరించుకోవడం జరిగిందని, ప్రపంచీకరణ, ప్రపంచ శాంతికోసం, దోపిడి, పీడనలేని సమాజం కోసం, శ్రామిక వర్గ శ్రేయోరాజ్యం కోసం కలలు కనటమే కాదు, కలలను నిజం చేసుకోవటం కోసం తన జీవిత కాలమంతా అలుపెరగని పోరాటం చేసిన అంతర్జాతీయ శ్రామిక యోధుడు కె.ఎల్.మహేంద్ర అని ఆయన అన్నారు.నాడు కార్మికుల్లో అందించిన చైతన్యంతో 10శాతం ఉన్న లాభాల్లో వాటా బోనస్‌ను నేడు 33 శాతంకితెచ్చుకోగలిగామని ఆయన అన్నారు. ఏఐటియుసి పై విమర్శలు చేయడం సరైంది కాదు..అదేవిధంగా సింగరేణిలో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన నాటి నుండి నేటి వరకు సింగరేణిలో కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుం దని, రెండుసార్లు డైరెక్టర్-పా స్థాయి స్ట్రక్చర్ సమావేశం, ఒకసారి సి అండ్ ఎండి స్థాయి సమావేశాలు జరిగాయని, ఎన్నికల సమయంలో కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు.కొన్ని సంఘాలు ఏఐటియుసిపై అనవసరంగా విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన అన్నారు.గత ప్రభుత్వంలో రాజకీయ జోక్యం వల్ల నేటి ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా అదే విధంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు.నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు ఎఐటియుసి చేసిన పోరాట ఫలితమేనని ఆయన అన్నారు. సింగరేణి సొమ్మును ఇష్టానుసారంగా వాడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు ముప్పై ఐదు కోట్ల రూపాయల బకాయిలు సింగరేణి కి ఇప్పించేందుకు కృషి చేయని ఐఎన్టీయుసి నాయకులు ఏఐటియుసి పై విమర్శలు చేయడం కాదని ఆయన అన్నారు. ఏఐటియుసిలో చేరికలు.. జిడికే.2ఎలో పని చేస్తున్న కొంతమంది మైనింగ్ స్టాప్‌తో పాటు యువ కార్మికుల కు ఏఐటియుసి లో చేరిన సందర్భంగా సీతారామయ్య మరియు ఎల్లాగౌడ్‌లు కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానిం చారు.హెడ్ ఓవర్‌మెన్‌లు బండి ఐలయ్య, బుధారపు రాజేష్, మైనింగ్ సర్దార్‌లు అఖిల్, నవీన్‌లతో పాటు బదిలీ వర్కర్స్ మర్రోడి రాజేష్, అక్షయ్, గణేష్, మోదుగుల ప్రణీత్‌లతో పాటు 35 మంది చేరిన వారిలో ఉన్నారు.ఏఐటియుసి జిడికె 2ఏ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ కారంపూరి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు మాదన మహేష్, సంకె అశోక్,రంగు శ్రీను, ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీష్‌బాబు, మిట్ట శంకర్, గండి ప్రసాద్, సయ్యద్ సోహేల్, ఎం.ఎ.గౌస్, మానాల శ్రీనివాస్, పొన్నాల మల్లేష్,బుడిమె సమ్మయ్య, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి, వేముల అశోక్, అజీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 12 (జనం సాక్షి) :**అంగన్వాడీ టీచర్ల కు ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి కేంద్రాలను బలోపేతం చేయాలని సిఐటియు డిమాండ్. అంగన్వాడీ టీచర్లకు ఆన్లైన్ రిపోర్టుల మూలంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని. ప్రధానంగా అధికారులు ఇచ్చిన ఫోన్లు ఆన్లైన్ సహకరించటం లేదని అదేవిధంగా ఫోటో క్యాప్చర్ పేరుతోటి సకాలంలో సిగ్నల్ లభించక ఇబ్బందులు పడుతున్నారని లబ్ధిదారులు గంటల తరబడి ఎదురుచూసిన సిగ్నల్ రాక టీచర్లపై కోపగించుకుంటున్నారని సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ గారికి, ఐసిడిఎస్ జిల్లా అదికారి కి వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలపైన ఆన్లైన్ రిపోర్ట్ ల కోసం యాప్లను జారీ చేసి వాటిల్లో ప్రతిరోజు లబ్ది దారుల ఫోటోలతో రిపోర్టులను పంపాలని ఆదేశించటంతో అనేకమంది లబ్ధిదారులు గంటల తరబడి వేచి చూసినప్పటికీ పోకపోవటంతో అంగన్వాడీ ఉద్యోగుల పైన కోపగించుకుంటున్నారని మరొకవైపు మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చేర్పించుకోవడంతో అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల సంఖ్య తగ్గిపోతుందని ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకే పంపే విధంగా చర్యలు చేపట్టాలని ప్రీ ప్రైమరీ స్కూల్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నపిల్లలను చేర్పించుకోవడంతో ఇబ్బందులు ఎదురవుతాయని వాటిని అంగన్వాడీ టీచర్ల కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలకు ఎనిమిది నెలలకు పైగా సెంటర్ హత్యలు చెల్లించటం లేదని ఫలితంగా ఇంటి యజమానులు ఇబ్బందులు పెడుతున్నారని, నెలల నుండి వంట గ్యాస్ బిల్లులు, బిల్లులు చెల్లించకపోవడంతో అంగన్వాడీ టీచర్లే తమ వేతనాల నుండి ఇస్తున్నారని ఫలితంగా కుటుంబాలలో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు, సంవత్సరాల తరబడి అంగన్వాడీ కేంద్రాలలో ఆయాలు పోనీ కేంద్రాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్నవారిపైనా పని ఒత్తిడి పెరిగి మానసిక ఆరోగ్యాలు పాడవుతున్నాయని, ప్రభుత్వం వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు అంత్యక్రియలు ఖర్చులు కూడా చెల్లించకుండా మానవత్వాన్ని మర్చిపోతున్నారని రిటైర్ అయిన అంగన్వాడి టీచర్లకు ఆయాలకు ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను సంవత్సరం నరవుతున్న చెల్లించటం లేదని, వారికి ఇస్తామన్న పెన్షన్ను ఇవ్వటం లేదని ఫలితంగా రిటైర్ అయిన ఉద్యోగులు ఇబ్బందులతో అనారోగ్యాల పాలై ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పై సమస్యలను పరిష్కరించని యెడల ఈనెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా కార్యదర్శి పి స్వర్ణ, కోశాధికారి చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షులు మంగాదేవి, జ్యోతి, జిల్లా నాయకులు యమునా, జగదాంబ, వాణి, అనీష్, సందీప తదితరులు పాల్గొన్నారు.

# డెత్ రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, జనంసాక్షి:**రామగుండం లైన్ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వంలో సమావేశాన్ని నిర్వహించారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు,లారీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు.డెత్ రిలీఫ్ ఫండ్ పంపిణీలో స్వర్గస్తులైన లారీ యజమానుల నాలుగు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1,00,000 చొప్పున మృతుల సహాయ నిధి చెక్కులు అందజేశారు.డీజిల్ బంక్ పునఃప్రారంభంలో లారీ యార్డులోని డీజిల్ బంక్‌ను తిరిగి ప్రారంభించి, యజమానులకు మళ్లీ అందుబాటులోకి తెచ్చారు.టైర్లు 50శాతం ఉద్దెర విధాన ంతో లారీ యజమానులకు ప్రయోజనం కలిగించే విధంగా సదుపాయం కల్పించారు. ఆర్ఎ ఫ్‌సీఎల్‌లో బొగ్గు లోడింగ్ అంశాలపై చర్చలో లారీ యజమానులకు సంబంధిత లోడింగ్ సమ స్యలు, కాంట్రాక్టులు, రేట్లపై సమగ్ర చర్చ నిర్వహించారు.యార్డు అభివృద్ధికి యార్డు ముం దుభాగంలోని కందుకాన్ని పూడ్చివేయడం, ఇతర సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చ జరిపారు.ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు,లారీ యజమానులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధవిభాగాల తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 6వ డివిజన్ సప్తగిరికాలనీలో శంకుస్థాపన

## అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం



**గోదావరిఖని, జనంసాక్షి:**గత ప్రభుత్వలో సప్తగిరికాలనీ ప్రజలను పట్టించుకునే పాపనపోలేదని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు.వర్షాకాలంలో సప్తగిరికాలనీ నీళ్లతో మునిగే పరిస్థితి ఉండేదని, కానీ ప్రజాప్రభుత్వంలో సప్తగిరికాలనీ ప్రజల సమస్యలు దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కారం చేశామని ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు.రామగుండం నగరపాలక సంస్థ 6వ వార్డు సప్తగిరికాలనీలో సీసీ రోడ్..యూజీడీ అభివృద్ధి కార్యక్రమం మున్సి పల్ కమిషనర్ అరుణశ్రీ, స్థానిక మాజీ కౌన్సిలర్లు , నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశామని రాజ్‌ఠాకూర్ తెలిపారు.అదే విధంగా రామగుండం పట్టణంలోని మున్సిపల్ పరిధిలో 6వ వార్డులో మంగళవారం (టీయూఎఫ్ఐయూడీసీ) నుండి 50లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్ యూజీడీ నిర్మాణం కోసం అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటరు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని'లో 'హర్ ఘర్ తిరంగా' యాత్ర

**గోదావరిఖని, జనంసాక్షి:**జనగామ మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' యాత్ర కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రలో మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు, జాతీయ జెండాలతో ఈ యాత్రకు ప్రత్యేక ఆకర్షణ లభించింది.ఈ సందర్భంలో సీనియర్ నాయకులు జక్కుల నరహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లును నిజమైన బీసీ వర్గాలకు అన్యాయం చేయకుండా,వారికి సరైన న్యాయం జరిగే విధంగా అమలు చేస్తే,భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆ బిల్లును తప్పక ఆమోదం పొందేలా చేస్తుందన్నారు.బీసీల హక్కులను కాపాడడం,వారికి తగిన రిజర్వేషన్లు అందించడం బీజేపీ ధ్యేయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జనగామ మండలం సీనియర్ నాయకులు మచ్చ విశ్వాస్, మండల కమిటీ నాయకులు బండారి శ్యామ్,ఇరువురాల శివకుమార్, పంగ రవి, ఓంకార్, భరత్, గుండబోయిన పృథ్వీరాజ్, కొమురవెల్లి విశ్వనాథ్, బియ్యాల మహేందర్, బూడిద హర్ష,రాదండి శ్రీనాథ్, గడ్డం సతీష్, రాదండి శ్రీకాంత్, చిలకల రమేష్, తిరుపతి, అశోక్, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.దేశభక్తి నినాదాలతో, జాతీయ పతకాలతో యాత్రలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.



## లింగంపేట్ మండలంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఏర్పాటు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనం సాక్షి)కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో లింగంపేట్ మండల అంబేద్కర్ యువజన సంఘ కమిటీని మంగళవారం ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు కొత్తోలా గంగారాం తెలిపారు. ఈయన ఈ కమిటీ ఏర్పాటులో లింగంపేట్ మండల కమిటీ అధ్యక్షుడిగా నెల్లూరు గంగారం, ను ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే అంబేద్కర్ భావజాల కోసం జరిగిన ఉద్యమంలో ప్రపంచ మేధావి అయిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున లింగంపేట్ లో జరిగిన గొడవలో అరెస్ట్ అయ్యి ఈరోజు విడుదల అయ్యి వచ్చిన లెగ్గేల రాజు ను ఈ కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ సంఘం జిల్లా కమిటీ అలాగే లింగంపేట్ మండల నూతన కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్తోళ్ల గంగారం, ప్రధాన కార్యదర్శి గైని రాజు,జిల్లా ఉపాధ్యక్షులు అట్కరి బబ్బు,లింగంపేట అధ్యక్షులు నెల్లూరు గంగారం,ముదం సాయిలు,సంగమేశ్వర్, భూపతి, భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విట్టల్,పెరుమండ్ల బుల్లెట్, దాసరి ప్రవీణ్, కాశిరం,మల్యాని బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా భారీ అక్రమ షెడ్ల నిర్మాణం



ఆర్మూర్,ఆగస్టు 12(జనంసాక్షి): ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని నిజామాబాద్ వెళ్లే మార్గంలో యదేచ్ఛగా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగు తున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ము న్సిపాలిటీ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టిన అనుమతులు తప్పనిసరి.కానీ అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి చక చక పనులు కానిచ్చే స్తున్నారు.మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడుతున్న చర్యలు మాత్రం శూన్యం గా కనబడుతుంది.అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు తీసుకుంటామని చాలా సందర్భాల్లో అధికారులు చెబుతున్న ఆచరణలో అధికారులు విఫల మవుతున్నారు.ఫిర్యాదులు చేస్తే అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప అక్రమ షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.ఇప్పటికైనా స్పందించి అధికారులు అక్రమ నిర్మాణాలుచేపడుతున్న నిర్మాణాదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## గంజాయి కేసులో యువకుడి అరెస్ట్

### 6.5 కిలోల గంజాయి స్వాధీనం



నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 12 (జనం సాక్షి) :మహారాష్ట్ర లోని బోకర్ తాలూకా నుంచి నిజామాబాద్ కు గంజాయి రవాణా చేస్తు క్రయ విక్రయాలు చేస్తున్న యువకుడిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఖిల్లారోడ్ లోని అమన్ నగర్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో షేక్ మీరాజ్ అనే యువకుడు బైక్ పై వెలుతుండగా తనిఖీ చేయడంతో అతని వద్ద 6.5 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని బోకర్ తాలూకా కు చెందిన ఫారుఖ్ ఖురేషి నుంచి నిజామాబాద్ కు చెందిన మేరాజ్ గంజాయి కొనుగోలు చేసి స్థానికంగా విక్రయాలు చేస్తున్నట్లు విచారణలో తెలిందని ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ తెలిపారు. ఫారుక్ పరారీలో ఉన్నాడని త్వరలో పట్టుకుం టామని తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ఐ నర్సింహాచారీ, సిబ్బంది విష్ణు, భూమన్న, అవినాష్, బోజన్న, ఉత్తమ్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

## గ్రంధాలయాలలో మౌలిక వసతులు కల్పిస్తాం

### గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ



ముస్తాబాద్ ఆగస్టు 12( జనం సాక్షి):ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 13 మండలాల గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించి పాఠకులకు సేవలు అందించే భాగ్యం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు సేవ చేసే చూపిస్తాం, ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు ఇది నిరు పేదల ప్రభుత్వం ప్రతి గ్రంథాలయంలో వసతులు ఏర్పాటు చేసి తాత్కా లికంగా పోస్టులు కూడా నియమిస్తాం, ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టి కి తీసుకురావాలని సూచించారు, పంచాయతీ కార్యదర్శి రమేష్ తో మాట్లాడి గ్రామపంచాయతీలో ఉన్నటువంటి గ్రంథాలయం పనుల యొక్క బాధ్యత మీరు తీసుకోవాలని తెలపడం జరిగింది, ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, కొండం రాజి రెడ్డి, ఎంపిటిసి గుండెలు శ్రీనివాస్, భాను, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు వనిత, గ్రంథాల యం నిర్వాహకులు శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల అందజేత

ఆర్మూర్,ఆగస్టు 12 (జనంసాక్షి):ఆర్మూరు మండలం మంథని గ్రామానికి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి 16 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారు. అట్టి ప్రొసీడింగ్ కాపీలను మంగళవారం ఆర్మూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్ గౌడ్ లబ్దిదారులకు అందించారు. లబ్దిదారులకు ఇండ్ల మంజూరు విషయంలో ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ రెడ్డి,నక్కల భూమారెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మంథని గ్రామ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన ఎడపల్లి పోలీసులు



ఎడపల్లి, ఆగస్టు 12 ( జనంసాక్షి ) : ఎడ పల్లి మండల కేంద్రం లోని బోధన్ - నిజా మాబాద్ రహదారి రైల్వే గేటు వద్ద ప్రమా దకరంగా మారిన గుంతలను ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ ఆధ్వ ర్యంలో గుంతలను కంకర డస్టుతో పూడ్చారు. బోధన్ నిజామాబాద్ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ ఉండగా ఎడపల్లి మండలంలో ఇప్పటికే పోలీసులు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించిన విషయం తెలిసిందే. ఈ మేరకు నేడు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ ప్రమా దకరంగా మారిన గుంతలను పూడ్చడం జరిగింది.

## భూషణరావుపేట సొసైటీని పర్యవేక్షించిన

### కలెక్టర్ సత్యప్రసాద్



కథలాపూర్, ఆగస్టు 12 ( జనం సాక్షి) కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలోని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, సొసైటీని పర్యవేక్షించారు రైతులకు యూరియా ఇబ్బం దులు లేకుండా చూడాలని తెలియజే శారు. మరియు జడ్పిహెచ్ఎస్ భూషణ్ రావ్ పెట్ పాఠశాలనీ మధ్యాహ్న భోజనం నీ తనిఖీ చేసి ఉపాధ్యాయుల పని తీరును తెలు సుకున్నారు. మరియు ప్రజా ప్రభుత్వంలో నిర్వహి స్తున్న ఇంద్రమ్మ ఇళ్లను పర్యవేక్షించి సకాల ంలో పూర్తి చేయాలని తెలియజేశారు.

## ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం

### జెండా ఎగర వేసిన జిల్లా ఉపాధ్యక్షుడు

శంకరపట్నం ఆగస్టు 12 (జనంసాక్షి)అఖిల భారత విద్యార్థి సమైక్య (ఎఐఎస్ఎఫ్) 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శంకరపట్నం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ఆవరణలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ విద్యార్థి సంఘం శ్వేతారుణ పతాకాన్ని ఎగరవేశారు. భారత దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ అని దీనికి ఘనమైన పోరాట చరిత్ర ఉందని, స్వాతంత్ర్యంకు పూర్వమే 1936 ఆగష్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో దీన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఎర్పాటై, సంఘం శాస్త్రీయ విద్యావిధానం ఉద్యమాలే ఊపిరిగా, పోరాటాలే ప్రాణంగా, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, చదువు-పోరాడు అనే నినాదంతో, తెలంగాణ సాయుధ పాణటంలో, తెలంగాణ మలిదశ ఉద్యమంలో, విద్యార్థుల సమస్యపై విద్యావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై సమరశీల పోరాటాలు చేసిన ఎకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమమికి సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య, విద్యార్థి సంఘం నాయకులు కౌశిక్, ఆదిత్య, సాత్విక్, నిఖిల్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

### గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనం సాక్షి) హైదరాబాద్ లో మంగళవారం గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందించారు. సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలి పారు .కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడు తున్న కార్యక్ర మాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం కోరినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని సీఎం అడిగి తెల్సుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా, సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయండి

### మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు



కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 12 (జనంసాక్షి) :రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేయాలని కోరుతూ బిజెపి నేతలు మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతి పత్రం సమర్పించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి మున్సిపల్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా రోడ్లు , వీధి వాహనాలు దీపాలు , తాగునీటి సౌకర్యాలను కల్పించాల న్నారు. నిమజ్జనం సందర్భంగా వినాయకులు తరలి వెళ్లే రహదారులపై దృష్టి సారించాలని, ఆ రహదారుల స్థితిగతులను తెలుసుకొని, ముఖ్యంగా గుంతల రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు ఈ సందర్భంగా కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు మంజుల - రమేష్ , తాజా మాజీ కార్పొరేటర్లు వంగల శ్రీదేవి-పవన్ , కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, దురిశెట్టి అనుప్, బండ సుమా - రమణారెడ్డి, కొలిపాక అంజయ్య, రాపర్తి ప్రసాద్, కొలిపాక శ్రీనివాస్, నాగసముద్రం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా కోసం దరఖాస్తులు ఆగస్టు 13 వరకు మాత్రమే

సదాశివ నగర్ ఆగస్టు 12 (జనం సాక్షి )జూన్ 5 వరకు కొత్త పాసుబుక్కు తీసుకున్నవారు వచ్చినవారు ఇంతవరకు రైతు బీమా కోసం అప్లై చేయనివారు .ఈనెల ఆగస్టు 13వ తారీకు వరకు చివరి తేదీ .కొత్తగా పాస్బుక్కులు వచ్చిన వారు మాత్రమే దీనికి అర్హులు .కావలసిన పత్రాలు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారుపాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ,14వ ఆగస్టు 1966 నుండి 2007 వరకు జన్మించిన వారు మాత్రమే అర్హులు. ఆధార్ కార్డు లో 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాల నిండిన వారు మాత్రమే అర్హులు . ఇట్టి దరఖాస్తు చేసుకొనుటకు పద్మాజివాడి ఏఈఓ ను సంప్రదించవలెను.

# బలమైన భారతదేశ కోసం కలాం స్టార్టప్ ప్రోగ్రాం ఎంతో దోహదపడుతుంది

**ఢిల్లీలో జరిగిన డాక్టర్ కలాం స్టార్ట్ అప్ యూత్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న**

**బిజెపి మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ,బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్.**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 12 (జనంసాక్షి) :** బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన డాక్టర్ కలాం స్టార్టప్ యూత్ అవార్డు ప్రోగ్రాంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ... 2024లో బిజెపి మైనార్టీ ఫ్రంట్ ద్వారా స్థాపించిన ఈ అవార్డు భారతదేశ మాజీ రాష్ట్రపతి, క్షిపని మనిషి, దర్శనికులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వారసత్వాన్ని గౌరవించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా యువ ఆవిష్కరణలు, వ్యవస్థాపకులను గుర్తించడానికి , ఆశయాలను ప్రేరేపించడానికి రూపొందించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ కలాం కలలు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువత పట్టుకున్న ఆశయాలకు అనుగుణంగా యువత సాధికారత , వ్యవస్థాపక అభివృద్ధిపై పరివర్తన విధానాలకు అనుగుణంగా, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బలమైన భారతదేశ కోసం కలాం స్టార్టప్ ప్రోగ్రాం ఎంతో దోహదపడుతుందన్నారు. అందులో భాగంగా దేశంలోని అన్ని ప్రాంతాల నుండి అర్హత కలిగిన ఎంతోమంది పోటీపడ్డారని, వీటిలో ప్రతిభావంతులైన ముస్లిం సమాజంతో సహా మైనార్టీ ర్గాలకు చెందిన 27 మంది యువకులకు కలాం అవార్డు ప్రధానం జరిగిందని ఆయన తెలిపారు.



**కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన మైనారిటీ మోర్చా నేతలు..**

ఢిల్లీలో జరుగుతున్న కలాం స్టార్టప్ యూత్ అవార్డు ప్రోగ్రాంకు కరీంనగర్ నుండి దేశ రాజధానికి తరలి వెళ్లిన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, ఉపాధ్యక్షులు బషీరుద్దీన్ , కార్యదర్శి బల్బీర్ సింగ్ లు కేంద్రమంత్రి మండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.



# జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి ఇచ్చిన అర్జీ పై విచారణ చేపట్టిన అధికారులు..

**మల్లాపూర్ ఆగస్టు 12(జనంసాక్షి)**
ముత్యంపేట గ్రామ నివాసి శ్ మర్రిపెల్లి రాజగంగారాం ప్రజావాణి లో ఇచ్చిన ఆర్జిపై జిల్లా కలెక్టర్, మరియు మంత్రి ఆదేశానుశారం మంగళవారం రోజు రెవెన్యూ డివిజనల్ అధికారి, మెట్ పల్లి విచారణ జరిపియున్నారు ఇట్టి విచారణ లో విషయములో ఇరువర్గాల వాదనలు వినిపించడం జరిగింది తదుపరి విచారణ నివేదిక ను జిల్లా కలెక్టర్ సమర్పించబడుతుందని తెలిపినారు ఇట్టి విచారణ లో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీవో ఆర్ఐ మరియు పంచాయతీ కార్యదర్శి పాలొగొన్నారు.

# క్విట్ ఇండియా వారోత్సవాలు విజయవంతం..

## - ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షులు కె.యాదవరాజు..



ఈ కార్యక్రమాన్ని హనుమకొండ, వరంగల్, పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల్, భూపాల్‌పల్లి జిల్లాలలో ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు.ఇందులో ముఖ్యంగా వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్, కాదంబరీ ఒకేషనల్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల గోదావరిఖని, శ్రీరామ విద్యానికేతన్ హైస్కూల్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల రామగుండం, స్పందన హైస్కూల్, ప్రగతి హై స్కూల్, కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, భక్తుత్వ పోటీలు నిర్వహించి ప్రశంసపత్రాలు బహుమతులను అందించామన్నారు. తెలంగాణ గాంధీ స్మారక నిధి అందించిన ఆర్థిక సహాయం..పుస్తకాలు సహకారం ఈ కార్యక్రమానికి దోహదం చేసిందన్నారు. అధ్యక్షులు జీవీ సుబ్బారావుకు సెక్రెటరీ కోదాటి రంగారావు కు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.నేటి బాలురే రేపటి భావిభారత పౌరులు..నేటి యువత దేశశక్తి సంపద అనే నానుడితో వీరికి గాంధీయమార్గం ముఖ్యంగా గాంధీ జీవన విధానం గాంధీ ఇచ్చిన సందేశాలు, అదేవిధంగా గాంధీయ మార్గమే ఈ సమాజానికి శరణ్యమన్నారు.ముఖ్యంగా శాంతి, సత్యం, అహింస ఈ సమాజానికి అవసరమని యాదవరాజు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలు కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో వక్తలు సందేశం ఇచ్చి యువకులకు,విద్యార్థులకు స్ఫూర్తిని కలుగజేసిందన్నారు.ఈ కార్యక్రమాల్లో వివిధ కళాశాలల అధ్యాపకులు,సిబ్బంది, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం పాల్గొని గాంధీకి నివాళులు అర్పించారు.



# పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ జీవోలను వెంటనే సవరించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిది ఆగస్టు 12 (జనంసాక్షి)**
2021లో కనీస వేతనాలు పెంచుతూ జారీ చేసిన ప్రిలిమినరీ జీవోలను యథాతథంగా గెజిట్ చేయాలని,వేతనాల పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులను పరిగణంలోకి తీసుకోవాలని కనీస వేతనాలు రూ. 26 వేలకు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. సి ఐ టి యు ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ ఏవో కు వినతి పత్రం ఇచ్చిన సిఐటియు నాయకులు.పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ జీవోలను వెంటనే సవరించాలని, కనీస వేతనాల సలహామండలి సిఫార్సులు అమలు చేయాలని, 2021లో జారీ చేసిన ప్రిలిమినరీ జీవోలను యధాతధంగా గెజిట్ చేయాలని,, వేతనాల పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులు పరిగణంలోకి తీసు కోవాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.మంగళవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ ఏవో కు సిఐటియు నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బాబాయ్ అరుణ్ కుమార్సిద్దేశ్వరి, లలిత,సరోజ, అనిత, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల భవనానికి భూమి పూజ యం ఈ ఓ శ్రీహరి

**గాంధారి, ఆగస్టు12 (జనంసాక్షి)**
గాంధారి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాల నూతన భవనానికి మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి, ప్రత్యేక పాఠశాల మండల కేంద్రానికి రావడం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఈ భావన వ్యయం దాదాపు తొమ్మిది లక్షలు. ఈ పాఠశాల భవనంతో మండల కేంద్రంలోని దాదాపు 200 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరికీ ప్రత్యేక విద్యతోపాటు, క్రీడా, ప్రత్యేక కార్యక్రమాలు అందే విధంగా కృషి జరుగుతుందని రిసోర్స్ టీచర్ సాయన్న తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఐ ఆంజనేయులు, కాంప్లెక్స్ ఇన్చార్జి హెడ్మాస్టర్ పండిత్, కల్పన, ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య, భవ్య, కంప్యూటర్ ఆపరేటర్ ప్రసాద్, సి ఆర్ పి లు షాయద్, సాయిలు, రామారావు, అంగన్వాడీ టీచర్ పద్మ, నితిన్ దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఆయా గ్రామాల్లో శ్రీనిధి రుణాల వసూలు

**నాగిరెడ్డిపేట,ఆగస్టు 12 జనంసాక్షి...** మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళా సంఘాలకు అందజేసిన శ్రీనిధి రుణాలను సోమవారం రికవరీ టీమ్లు వసూలు చేసినట్లు స్థానిక ఇన్చార్జ్ ఏపీఎం రామ్ నారాయణ గౌడ్ తెలిపారు.చిన్న ఆత్మకూరు 5000,తాండూర్ 30000,జప్తి జాన్కంపల్లి 8000,విజయ సాయి 9000 చొప్పున శ్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించకపోవడంతో రికవరీ టీమ్లు ఇంటింటికి వెళ్లి వసూల్ చేయడం జరిగిందని ఇన్చార్జి ఏపిఎం రామనారాయణ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎన్.ఆర్ఎం కిరణ్,ఎస్ఎన్ మేనేజర్ అమల,సీసీలు దత్తు, సాయిలు,అకౌంటెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.





# రైతుబీమా రైతులకు కొండంత ధీమా..

◆నేటితో ముగియనున్న దరఖాస్తుల గడువు..

◆అర్హులైన రైతుల సంఖ్య ఉమ్మడి మేడిపల్లి మండలంలో 7700..

◆ఉమ్మడి మేడిపల్లి మండలంలో జూన్ 5 వరకు పట్టాలు పొందిన రైతులు 636..

◆రైతు బీమాకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లింపు..



**మేడిపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకంతో బాధిత రైతు కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుంది. రైతు బీమా పథకాన్ని 2018లో గత ప్రభుత్వం ప్రారంభించినప్పటినుండి బీమా కాలపరిమితినీ ప్రతి ఏడు ఆగస్టు 14 నుండి ఆగస్టు 13 తేదీ వరకు గడువు అమలులో ఉంటుంది. ఇందుకోసం నిర్ణీత కాలంలో రైతులు రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. రైతు భీమా కొరకు 18 ఏళ్ల వయసు నిండిన వారి నుండి 59 ఏళ్ల వయసులోపు గల వ్యవసాయ పట్టా భూమి ఉన్న రైతులు అర్హులు. ఈ పథకం కింద పేరు నమోదైన రైతు అకాలంగా మరణిస్తే బాధిత రైతు కుటుంబానికి పరిహారం క్రింద రైతు బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలు అందజేస్తుంది. బీమా నమోదు సమయంలో రైతులు తమ వివరాలు సరిగ్గా ఉన్నాయ లేదో పోర్టల్ లో తప్పులు ఉంటే అధికారుల ద్వారా సరి చేయించుకోవాలి. కుటుంబంలోని ఒక వ్యక్తిని నామినిగా ఎంచుకోవాలి. ఇతరులను నామినిగా నియమిస్తే బంధుత్వ నిర్ధారణ చేయించవలసి ఉంటుంది. గతంలో పేరు నమోదు చేయించిన నామిని మరణిస్తే కొత్త వారిని నామిని గా చేసుకునే అవకాశం ఉంది. రైతు బీమా పథకం కింద నమోదైన రైతు అకాలంగా మరణిస్తే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇస్తే ఏవోలు నామినీ నుంచి రైతు బీమా పత్రము, మరణా ధ్రువీకరణ పత్రము స్వీకరించి పోర్టల్లో నమోదు చేసిన వెంటనే నెల రోజులలోపే బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చూస్తారు.

**రైతుభీమాకు నేటితో దరఖాస్తుల ముగింపు..**

జూన్ 5వ తేదీ నాటికి భూభారతి పోర్టల్లో డిజిటల్ సంతకం చేసిన పట్టా పాస్ బుక్ ఉన్న రైతులు రైతు బీమాకు అర్హులని మేడిపల్లి మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ తెలియజేశారు. పథకం పునరుద్ధరణకు గడువు ఆగస్టు నెల 13 తేదీతో ముగియనుంది. 2025-26 సంవత్సరానికి ప్రీమియం చెల్లిస్తే ఈనెల 14వ తేదీ నుంచి కొత్త పాలసీ అమలులోకి వస్తుంది. కొత్త పట్టాదార్ పాస్ బుక్కులు జూన్ 5వ తేదీ వరకు పొందిన రైతులు ఇంతవరకు రైతు బీమా చేసుకొని రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ప్రమాదకర ఘటన స్థలాలను పరిశీలించిన సిపి



**ఆర్మూర్,ఆగస్టు 12 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మూర్ ప్రాంతంలోని ప్రమాదకర ఘటన స్థలాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య మంగళవారం పరిశీలించారు. పలు శాఖల అధికారుల సమన్వయంతో క్షుణ్ణంగా పర్యవేక్షించారు.ప్రజల ప్రాణ రక్షణ కోసం ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. ఎన్ హెచ్ 63 పరిదిలో ఉన్నటువంటి దుకాణాలు,ప్రకటన బోర్డులు, విగ్రహాలు వెనుకకు జరిపించాలని తెలిపారు.ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై ఆర్మూర్ పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదం సంఘటన దృశ్యాన్ని తిలకించారు. రిఫ్లెక్షన్ రేడియం స్టిక్కర్లు, కొన్నిచోట్ల జంక్షన్లు మూసి వేయించడానికి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ పెర్కిట్ ఈఈ ఎ. మలారెడ్డి ప్రాజెక్టు డైరెక్టర్ మంచిర్యాల అజయ్, ఆర్టిఏ అధికారి ఉమా మహేశ్వర్ రావ్, ఆర్ అండ్ బి ఏఈ సతీష్,జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయం సిబ్బంది రామకృష్ణ,ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ,ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, బోధన్ ఏసిపి శ్రీనివాస్, ఐ ఆర్ ఏ డి మేనేజర్ శ్రీవర్ష 108 ఈఎంఆర్ఐ సర్వీసెస్ రామలింగేశ్వర రెడ్డి, అర్మూర్ మున్సిపల్ కమీషనర్ రాజు, సీఐ సత్యనారాయణ గౌడ్, ఎస్సైలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### తమ తప్పులను తెలుసుకోకుండా ఎన్నికల కమిషన్ పై

# ఆరోపణలు చేస్తున్న ఇండియా కూటమి నీలం చిన్న రాజులు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (జనంసాక్షి)** వరుసగా ప్రజా క్షేత్రంలో ఓటమి పాలవుతూ తమ తప్పులను తెలుసుకోలేక ఎన్నికల కమిషన్ పై ఆరోపణలు చేస్తున్న ఇండియా కూటమి, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ లు చేస్తున్న అర్థ రహిత ఆరోపణల విషయంలో బీజేపీ జిల్లా కార్యలయంలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ దేశ ప్రయోజనాలే లక్ష్యంగా, ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్న బీజేపీ గత మూడు పార్లమెంట్ ఎన్నికలలో, సగానికి పైగా రాష్ట్రాల్లో ప్రజల మన్ననలు పొంది అధికారంలోకి వస్తే ప్రజల మధ్య కులాల వారిగా మతాల వారిగా చిచ్చు పెడుతూ ఎప్పటికప్పుడు దేశంపై, సైనికులపై, హిందువులపై తన అక్కసును కక్కుతూ ప్రజల చీత్కారాలకు గురవుతూ కూడా ప్రజల నాడి పెట్టుకోకుండా ఈవీఎం లను తప్పు పడుతూ ఇప్పుడు కొత్తగా ఎన్నికల సంఘం పైనే ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీ సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ బద్ధమైన సంస్థపై ఆరోపణలు చేయటం విడ్డూరం అని అన్నారు.నరేంద్ర మోదీ సారధ్యంలో బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల్లో ఆదరణ రోజు రోజుకి పెరుగుతుండటం వల్లే రాహుల్ గాంధీ, ఇండియా కూటమి పార్టీలు ఎన్నికల సంఘం పై ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. కర్ణాటక, తెలంగాణ లలో గెలిచినప్పుడు ఈవీఎం లపై కానీ, ఎన్నికల సంఘం పై కానీ ఆరోపణలు చేయని కాంగ్రెస్, ఓటమి చెందినప్పుడు మాత్రం ఈవీఎం లపై ఆరోపించడం సిగ్గుచేటు అని అన్నారు. ఎలాంటి అనుమానాలు ఉన్నా లిఖిత పూర్వకంగా రాసి ఇస్తే చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం స్పష్టం చేసినప్పటికీ కావాలనే ఆరోపిస్తూ ప్రజలను, మీడియాను తప్పు తోవ పట్టిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వేణు, నాయకులు సురేష్, సంతోష్ రెడ్డి, రవీందర్, రాజేష్, రాజ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా బోరగల రమేష్ నియామకం

### రమేష్ నియామకాన్ని ప్రకటించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ

**సైదాపూర్ ఆగస్టు 12 (జనంసాక్షి)** సైదాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సంఘాల తిరుపతి ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శిగా దుద్దెనపల్లి గ్రామానికి చెందిన బోర గళ్ళ రమేష్ ను కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మంద రాజు మాదిగ తో పాటు మండల ఇంచార్జ్ మారెపల్లి శ్రీనివాస్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో బి రమేష్ ను ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయాలని రమేష్ కు సూచించారు నూతనంగా నియామకమైన ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ కు శాలువ తో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బిక్షపతి హుజురాబాద్ మండల ఇన్చార్జి అశోక్ సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ మట్టెల రవీందర్ అందే అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 12 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 14న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. పి మధుసూదన్ రావు తెలిపారు. ఇట్టి ఉద్యోగ మేళాకు ఫ్లిప్కార్ట్, వరుణ్ మోటార్స్, కంపెనీల వారు ఈ క్రింది ఉద్యోగాల కోసం నియామకాలు చేపడుతారన్నారు. ఉద్యోగాలు: టీం లీడర్, హబ్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్, డెలివరీ బాయ్స్ మరియు గర్ల్స్ , సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, రిలేషన్ షిప్ మేనేజర్, సూపర్ వైజర్, అర్హతలు: 10వ తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ, %వీదీూ% జాబ్ లొకేషన్: (నిజామాబాదు మరియు జిల్లా వ్యాప్తంగా), కావునా ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం , శివాజీ నగర్, నిజామాబాదు నందుఈ నెల 14 తేదీన ఉద్యోగ మేళ ఉదయం 10.30 గం'ల నుండి మధ్యాహ్నం లోపు పాల్గొనాలన్నారు. ఇతర వివరాలకు 9948748428, 9959456793, ఫోన్ ద్వారా సంప్రదించగలరు. అభ్యర్థులు రెజుమ్, బయో డేటా, ఆదార్ కార్డు, మెమో, ఫోటో తీసుకొని రావాలని కోరారు.

## యూరియా తక్కువ మోతాదులో వాడండి

### నాస్కప్ చైర్మన్ కొండూరి రవీందర్రావు

**గంభరావుపేట ఆగస్టు 12 (జనం సాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో, తక్కువ మోతాదులో యూరియా, పంటకు వాడాలని రైతులకు సూచించారు, ఒకవేళ ఎక్కువ మోతాదులో వాడితే, అనారోగ్యానికి గురవుతారని నాస్కప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు తెలిపారు మరియు, పంట వేసేటప్పుడు భూసార పరీక్షలు చేయించుకొని పంట మార్పిడి చేసినట్లయితే లాభాలు ఉంటాయని తెలిపారు, పెసర, జీలుగు, వేసుకోవడం వల్ల నేల అభివృద్ధి చెందుతుంది, దానివల్ల అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నారాయణరావు, మరియు వివిధ పార్టీ అధ్యక్షులు రైతులు, సహకార సంఘం సిబ్బంది, పాల్గొన్నారు.

